రజతోత్సవ సభకు వెళ్లేందుకు కమిటీలు ఏర్పాటు

సిద్దిపేట,ఏప్రిల్ 15: బీఆర్ఎస్ 25ఏండ్లు పూర్తి చేస్తుకున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ జిల్లాలో జరిగే రజతోత్సవ సభకు భారీగా జనం తరలివెళ్లేందుకు సిద్దిపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు రెండు కమిటీలు నియమించారు. సిద్దిపేట నుంచి 1000 మంది విద్యార్థి, యువజన విభాగం నాయకులతో చేసే పాదయాత్ర కోసం పాదయాత్ర నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి సమన్వయ కర్తగా పూజల వెంకటేశ్వర్‌రావు, సభ్యులుగా ప్రభాకర్‌వర్మ, కోల రమేశ్, శ్రీహరియాదవ్, భూమయ్యగారి కిషన్‌రెడ్డి, మెరుగు మహేశ్‌ను నియమించారు. సిద్దిపేట నుంచి కొనసాగే యువజన, విద్యార్థి పాదయాత్రకు అన్ని ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గం నుంచి బహిరంగ సభకు వెళ్లే వాహనాల సౌకర్యం కల్పించేందుకు వాహనాల ఏర్పాటు కమిటీని నియమించారు. ఈ కమిటీలో పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరామ్, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఆర్టీఏ సభ్యుడు ఇర్షాద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

ఎల్లమ్మ దయతో ప్రజలు సంతోషంగా ఉండాలి

రాయపోల్, ఏప్రిల్ 15: మండలంలోని అనాజీపూర్‌లో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లమ్మ దయతో ప్రజలు సంతోషంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

నేడు తోర్నాలకు ఎమ్మెల్యే రాక

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 15: ధూళిమిట్ట మండలం తోర్నాలలో బుధవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. వివిధ పార్టీల నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పర్యటనను బీఆర్ఎస్ శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

హ్యాండ్‌బాల్ వేసవి శిక్షణా శిబిరం

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్15: మద్దూరులో మే 1 నుంచి 31 వరకు హ్యాండ్‌బాల్ వేసవి శిక్షణా శిబిరం ఏర్పాటు చేసేందుకు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్, మద్దూరు మండల హ్యాండ్‌బాల్ అసోసియేషన్లు సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నాయి. హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర మల్లేశం మాట్లాడుతూ జిల్లాలోని 10 నుంచి 15 ఏండ్లలోపు పిల్లలకు హ్యాండ్‌బాల్ క్రీడలో మెళకువలు నేర్పేందుకు శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు శిక్షణా శిబిరంలో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉచితంగా క్రీడాదుస్తులతో పాటు శిక్షణ ముగిసిన తర్వాత జిల్లా కేంద్రంలో సర్టిఫికెట్లు, బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. త్వరలో జరగనున్న హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌కి క్రీడాజట్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 25వరకు క్రీడాకారులు తమ ఆధార్‌కార్డు, బర్త్ సర్టిఫికెట్‌తో నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 96762 23326 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

మెడికల్ బిల్లులు త్వరగా మంజూరు చేయాలి

గజ్వేల్, ఏప్రిల్ 15: ఉద్యోగ, ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు త్వరగా మంజూరు చేయాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్‌శర్మ కోరారు. మంగళవారం గజ్వేల్‌లోని జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ అన్నపూర్ణ, అడిషనల్ డైరెక్టర్ జయశ్రీలకు వినతిపత్రాలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎక్కువ రోజులు పెండింగ్‌లో బిల్లులు ఉండడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సూపరింటెండెంట్ అన్నపూర్ణ మాట్లాడుతూ త్వరగా బిల్లులు మంజూరు చేసి పంపిస్తామని, ఎవరికీ ఇబ్బంది కలుగకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు జానకీరాంరెడ్డి, లింగం, వేమారెడ్డి, శేఖర్, వెంకటేశం, నాగరాజు పాల్గొన్నారు.

అన్నపూర్ణకు వినతి పత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

అగ్ని ప్రమాదాలపై అవగాహన

హుస్నాబాద్‌టౌన్: బస్‌స్టేషన్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఫైర్‌సిబ్బంది

సిద్దిపేట టౌన్: అవగాహన కల్పిస్తున్న జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి సందన్న

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 15: అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని హుస్నాబాద్ అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాల నివారణపై మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో నిర్వహించిన నమూన నీటి ప్రదర్శన ఆకట్టుకున్నది. ప్రమాదాలు జరిగినప్పుడు 101కు ఫోన్‌చేయాలని, ప్రమాదాల్లో ఎటువంటి వస్తువులు మండుతున్నాయో స్పష్టంగా తెలియజేయాలని వారు సూచించారు. ప్రమాదాలపై తప్పుడు సమాచారం ఇవ్వకుండా వాస్తవాన్ని తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేసి పోస్టర్లను ఆవిష్కరించారు. లీడింగ్‌ఫైర్‌మెన్ పరమేశ్, మిడిల్ లీడింగ్‌ఫైర్‌మెన్ వెంకటేశం, సిబ్బంది నిఖిల్, రమణకుమార్, వెంకటేశ్, కమలాకర్, సత్యనారాయణ, ఐవీరెడ్డి పాల్గొన్నారు.

సిద్దిపేటలో...

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 15: అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి సందన్న సూచించారు.అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అసువులు బాసిన అగ్నిమాపక వీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం వారం రోజుల పాటు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రమాదం జరిగినప్పుడు వెంటనే 101కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట అగ్నిమాపక శాఖ అధికారి గుండయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మద్దూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న డీఆర్డీవో జయదేవ్‌ఆర్యా

గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తన్నీరు శరత్‌రావు

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 15: గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీవో జయదేవ్‌ఆర్యా కోరారు. మంగళవారం మద్దూరులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందన్నారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూడాలన్నారు. అంతకుముందు కొనుగోలు కేంద్రానికి అదనంగా ప్యాడీ క్లీనర్ కావాలని సెంటర్ నిర్వాహకులు కోరగా చేర్యాల ఏఎంసీ నుంచి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం బాబురావు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

బెజ్జంకి మండలంలో...

బెజ్జంకి, ఏప్రిల్ 15: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ తన్నీరు శరత్‌రావు కోరారు. మండలంలోని వడ్లూర్, గూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో సీఈవో వాసు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను సక్సెస్ చేయాలి

- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- పెద్ద ఎత్తున గులాబీ శ్రేణులు తరలిరావాలి

బెజ్జంకిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి, ఏప్రిల్ 15: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను సక్సెస్ చేయాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్‌ను మండల కేంద్రంలో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 27న జరిగే సభ కోసం గ్రామాల్లో పార్టీజెండాలు ఆవిష్కరించి వాహనాల్లో సభకు తరలిరావాలని సూచించారు. గులాబీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సూచన మేరకు సభ పోస్టర్ ఆవిష్కరించినట్లు తెలిపారు. రజతోత్సవ సభకు స్వచ్ఛందంగా ప్రజలు ముందుకురావడం అభినందనీయమన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే తప్పా కాంగ్రెస్ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ లింగాల నిర్మల, నాయకులు లక్ష్మణ్, రాజయ్య, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఐలయ్య, సంజీవరెడ్డి, రామకృష్ణారెడ్డి, రామలింగారెడ్డి, స్వామి, దేవయ్య, బాలనర్సు, రాజు, మోహన్, తిరుపతి, శంకర్, సుదర్శన్, రాజయ్య, మల్లేశం, శ్రీనివాస్, కిష్టయ్య, మహేశ్ పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

చేర్యాల, ఏప్రిల్ 15: హామీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి విమర్శించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పట్టణశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చలో వరంగల్, రజతోత్సవ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైన విషయాలను గులాబీ శ్రేణులు ప్రజలకు వివరించాలన్నారు.కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. రజతోత్సవ సభకు ప్రజలు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేడిశెటి శ్రీధర్, పట్టణ కార్యదర్శి బూరగోని తిరుపతిగౌడ్, యూత్ ఇన్‌చార్జి శివగారి అంజయ్య, నాయకులు తాడెం రంజితా కృష్ణమూర్తి, మంచాల కొండయ్య,ఎర్రోళ్ల రామచంద్రం, రాచకొండ శ్రీను, చింతల పరశురాములు, పచ్చిమడ్ల మహేందర్, కందుకూరి సిద్ధిలింగం, పచ్చిమడ్ల సిద్ధిరాములు, యాట భిక్షపతి, కూరపాటి మధు, పచ్చిమడ్ల మానస, పాక బాలయ్య, బండి సుదర్శన్, బుడిగే శ్రీనివాస్, అవుశర్ల కిశోర్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభను సక్సెస్ చేయాలి

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 15: వరంగల్ జిల్లాలో ఈనెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను సక్సెస్ చేయాలని బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్ కోరారు. మద్దూరులో బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్‌పోస్టర్లను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా బీఆర్ఎస్ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. రజతోత్సవ సభకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివచ్చి తమ సత్తాను చాటి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బొల్లు కృష్ణవేణీచంద్రమౌళి, ఊట్ల రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ భూర్గు నర్సింహులు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దామెర మల్లేశం, నలుసాని లింగారెడ్డి, నంద శ్రీనివాస్, నాయకులు నల్ల బాల్‌రెడ్డి, కాసర్ల కనకరాజు, సిద్ధిఖీ, షకీల్, నీల బాలకృష్ణ, పిడిశెట్టి రాజు, బొడికె ఎల్లస్వామి పాల్గొన్నారు.



చేర్యాలలో వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దూరులో బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీవో సరిత

జగదేవపూర్, ఏప్రిల్ 15: చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసీడీఎస్ సీడీపీవో సరిత అన్నారు. మంగళవారం మండలంలోని తీగుల్ సెక్టార్ పరిధిలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 8 నుంచి 22 వరకు నిర్వహిస్తున్న పోషణ పక్షంలో భాగంగా గజ్వేల్ ప్రాజెక్టు పరిధిలోని ఆయా గ్రామ, మండల, పట్టణ స్థాయిలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత జీవన విధానంలో చిరుధాన్యాల పాత్ర ఎంతో కీలకమన్నారు. బాలికల్లో రక్తహీనత లోపం నివారణకు ఆకుకూరలు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ సంతోష, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్, డాక్టర్ రాజశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు రుక్మిణి, కళమ్మ, పద్మ, మమత పాల్గొన్నారు.

సిద్ధేశ్వర్‌కు అండగా ఉండాలి

సంఘీభావ సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 15: దేశవ్యాప్తంగా కులగణన చేయాలని, తెలంగాణ బీసీలను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బిడ్డ బత్తుల సిద్ధేశ్వర్ ఢిల్లీలో చేస్తున్న ఆమరణ దీక్షకు అందరూ అండగా ఉండాలని బీసీ ఆజాదీ జేఏసీ చైర్మన్ బోయ రాములు, ఉద్యమ నేత మోహన్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నేత రమేశ్ పిలుపునిచ్చారు. సిద్ధేశ్వర్ పోరాటానికి మద్దతుగా సిద్దిపేటలో సంఘీభావ సదస్సు నిర్వహించ తలపెట్టగా, అందుకు సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీసీ సమస్యల సాధన కోసం సిద్ధేశ్వర్ చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా జరిగే జాతీయ జనగణనలో కులగణన చేర్చాలని డిమాండ్ చేశారు.సిద్ధేశ్వర్ చేస్తున్న దీక్షకు మద్దతుగా సిద్దిపేటలో సంఘీభావ సదస్సు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. నాయకులు శ్రీనివాస్, సత్యనారాయణ, వేణు, చంద్రం పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, ఏప్రిల్ 15: నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసానిస్తున్నదని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద జహీరాబాద్ పట్టణంలోని నేతాజీనగర్‌కు చెందిన పుష్పాలతకు రూ.10 ,500, రాంనగర్‌కు చెందిన ఎల్లమ్మకు రూ. 27 వేలు, హౌసింగ్ బోర్డుకు చెందిన ముస్కాన్‌కు రూ. 12 వేలు, అల్లీపూర్‌కు చెందిన షరీఫ్‌కు రూ.34,500, ఖాన్ మెహిల్లాకు చెందిన నాగమణికి రూ.24వేలు, రంజోల్‌కు చెందిన రాముకు రూ.54 వేలు, రాచన్నపేట్‌కు చెందిన వేణుగోపాల్‌రెడ్డికి రూ.60 వేలు, పస్తాపూర్‌కు చెందిన మన్సూర్‌కు రూ.15,500, హమలీకాలనీకి చెందిన గుండన్నకు రూ.33వేల సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నామరవికిరణ్, యాకూబ్, అబ్దుల్లా, బండిమోహన్, మోహీజొద్దీన్, మీధున్‌రాజ్, పురుషోత్తం, తులసీదాస్ గుప్తా, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్

తాడూరులో వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కరుణాకర్ తదితరులు

చేర్యాల, ఏప్రిల్ 15: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ సర్కారును నమ్మవద్దని మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్ కోరారు. రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలని కోరుతూ మంగళవారం మండలంలోని తాడూరు, చిట్యాల, దానంపల్లి, అర్జునపట్ల, కమలాయపల్లి గ్రామాల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలిరావాలని కోరారు. జనగామ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించుకునేందుకు ఏవిధంగా కష్టపడ్డారో సభకు ప్రజలను తీసుకువచ్చి వారిని తిరిగి ఇంటికి చేర్చేవరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం రజతోత్సవ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో గ్రామ కమిటీల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, మాజీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

మాట్లాడుతున్న సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 15: జిల్లాలో అర్హులైన పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని స్పష్టం చేశారు. ఈ నెల 18 నుంచి 21లోగా లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ, మండల ప్రత్యేకాధికారుల సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా చేసిన గ్రామాలు కాకుండా జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారుల గుర్తింపు చేపట్టాలని చెప్పారు. ఈ నెల 17 నుంచి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న జాబితాను అధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల వారిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల జాబితాను మే 2న ప్రదర్శిస్తామని వెల్లడించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లతో పాటు 20 శాతం అదనంగా జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం ఇండ్లు కేటాయించిందన్నారు. జిల్లాలో వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జడ్పీ సీఈవో జానకీరెడ్డి, డీపీవో సాయిబాబా, హౌసింగ్ పీడీ చలపతిరావు, అదనపు డీఆర్డీవో బాలరాజు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి
- అధికారులతో సమీక్షా సమావేశం

మాట్లాడుతున్న సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

భూ భారతి పోర్టల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 15: సంగారెడ్డి జిల్లాలో ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో మొత్తం 34 సంఘాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉందన్నారు. అందులో 11 మత్స్య పారిశ్రామిక సంఘాలకు బ్యాలెట్ బాక్స్‌ల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తామని, మిగతా 23 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల హ్యాండ్ రైజింగ్ ద్వారా అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రెవెన్యూ అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఎన్నికల సిబ్బందిని నియమించి శిక్షణ ఇవ్వాలని, పోలీసు, రెవెన్యూ శాఖల సమన్వయంతో జిల్లా ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలు పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే వరకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సంగారెడ్డి అదనపు కలెక్టర్ మాధురి, అదనపు ఎస్పీ సంజీవరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి ఆర్ ఎల్ మధుసూదన్, డీపీవో సాయిబాబా, డీసీవో రవికిరణ్, ఆర్డీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

భూ భారతిని క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లాలి

అంతకుముందు నూతన భూ భారతి పోర్టల్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతిని సమర్థవంతంగా క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. ఈ నెల 17 నుంచి 30 వరకు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించి జిల్లాలో భూముల వివాదాలు లేకుండా చూడాలన్నారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఉండేందుకు భూ భారతిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. జిల్లాలో రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలను వారికి అర్థమయ్యే భాషలో సమాధానాలు చెప్పి, భూ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. ఈ అవగాహన సదస్సులను విజయవంతం చేయాలని రైతులను కోరారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

వల్లంపట్లలో వరిపంటను పరిశీలిస్తున్న ఏఈవో కల్పన

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 15: బైరాన్‌పల్లి, వల్లంపట్ల గ్రామాల్లో